క్లుప్తంగా

వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడిగా షాజహాన్


అబ్దుల్ షాజహాన్, బాబా ఫక్రుద్దీన్

పుట్టపర్తి: వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడిగా కొత్త చెరువుకు చెందిన అబ్దుల్ షాజహాన్(షాన్‌షేట్), ఈసీ మెంబర్‌గా ఓడీ చెరువుకు చెందిన బాబా ఫక్రుద్దీన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తమ ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మైనార్టీలకు పెద్దపీట వేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

చీరల రోలింగ్‌తో మహిళలకు ఉపాధి


మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

పుట్టపర్తి: చీరల రోలింగ్ శిక్షణతో మహిళలకు ఉపాధి లభిస్తుందని జిల్లా మెప్మా అధ్యక్షురాలు సాయిలీలా అన్నారు. నాబార్డు, జీవాశ్రమం ఆధ్వర్యంలో వారం రోజులుగా పుట్టపర్తి ప్రశాంతి గ్రామ్‌లో జరుగుతున్న శారీ రోలింగ్ శిక్షణ సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళా సాధికారతకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. శిక్షణ ముగించుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందించామని సంస్థ కార్యదర్శి రమీజా పేర్కొన్నారు. ఇప్పటికే చిరు ధాన్యాలతో వంటకాల తయారీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను పెంపొందించామన్నారు.

వేరుశనగ పంట పరిశీలన


వేరుశనగ పంటను పరిశీలిస్తున్న రమణారెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం సిద్దరాంపురం పొలంలో రైతులు సాగు చేసుకున్న కదిరి–లేపాక్షి రకం వేరుశనగ పంటను సోమవారం జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట ముచ్చుకుళ్లు బారిన పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడి నివారణ చర్యలు చేపడతామన్నారు.

పరీక్షలంటే భయం వద్దు


మాట్లాడుతున్న శివరంగప్రసాద్

పుట్టపర్తి అర్బన్: పరీక్షలంటే భయం వీడి ప్రశాంతంగా చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న పది విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుక్కపట్నం డైట్ కళాశాల సైకాలజీ లెక్చరర్ డాక్టర్ సురేష్‌బాబు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథం, తదితరులున్నారు.

పరామర్శ

నల్లమాడ: పులగంపల్లి మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు కే.రవిచంద్రారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోమవారం రవిచంద్రారెడ్డి స్వగ్రామం ఎర్రచెరువుపల్లికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, ఎంపీటీసీ మహబూబ్‌బాషా, నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, సుబహాన్ తదితరులున్నారు.

ఓడీ చెరువు: ఇనగలూరుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, సహకార సంఘం మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి కుమారుడు గంగిరెడ్డి (31) ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోమవారం ఇనగలూరు వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఇంటి పన్నులు చెల్లించండి

ధర్మవరం: ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బకాయిలు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అనుమతిలేని కొళాయి కనెక్షన్లు ఉన్నవారు వెంటనే డిపాజిట్ చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని, లేకపోతే కనెక్షన్లు తొలగిస్తామని హెచ్చరించారు.

ఖాద్రీశుడి ఉత్సవం.. జగమంత సంబరం

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగిపోతోంది. సోమవారం రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనభాగ్యం కల్గించారు. హనుమంత వాహనాన్ని ఆలయ పాలకమండలి చైర్మన్ గోపాలకృష్ణ, పాలకమండలి సభ్యులు, ఆలయ సహాయ కమిషనర్ పట్టెం గురుప్రసాద్‌లు ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కాలక్షేపం కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి భక్తజనంతో తిరువీధులు కిక్కిరిసిపోతున్నాయి.

– కదిరి


హనుమంత వాహనం ఎదుట భజనలు చేస్తున్న భక్తులు


హనుమంత వాహన సేవను ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో కోలాటమాడుతున్న మహిళలు

హోలీ సంతోషంగా చేసుకోండి

కదిరి అర్బన్/తలుపుల/నల్లచెరువు: హోలీ పండుగను గిరిజనులు సంతోషంగా చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని 70 తండాలకు రూ. 7 లక్షల నగదును ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆయన స్వగృహంలో బంజారా సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణానాయక్‌కు సోమవారం అందజేశారు. ఒక్కో తండాకు రూ. 10 వేల చెప్పున స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బంజారాలకు అందజేయాలని ఎమ్మెల్యే చెప్పారు.

హోళీ నిర్వహణకు విరాళం

ముదిగుబ్బ: హోలీ సందర్భంగా మండల పరిధిలోని మంగళమడక పంచాయతీ గరుగుతండావాసులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రూ.13 వేలు విరాళంగా ఇచ్చారు. సోమవారం సొమ్మును స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కిరణ్‌మోహన్‌రెడ్డి, బీసీ కన్వీనర్ లక్ష్మినారాయణ, వలంటీర్ ప్రశాంత్ తదితరుల ద్వారా తండా వాసులకు అందజేశారు.

ఎమ్మెల్యే హోలీ శుభాకాంక్షలు

పుట్టపర్తి: పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు.

పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఓటర్లకు వివరించి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారి తొలి ప్రాధాన్యతా ఓటును వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులకే వేసేలా చూడాలని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం బూరుగుపల్లి, కుమ్మరవాండ్లపల్లి 1,2, మొటుకుపల్లి సచివాలయాల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, సచివాలయాల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి,ఎంపీటీసీ పుల్లయ్య, ఎస్టీసెల్ నాయకులు క్రిష్ణానాయక్ తదితరులు న్నారు.

అభివృద్ధికి ఓటేయండి

అమడగూరు: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన అమడగూరు, చినగానిపల్లిలో పర్యటించి పట్టభద్రులు, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో వెన్నపూస రవీంద్రరెడ్డికి, ఉపాధ్యాయ ఎన్నికలలో రామచంద్రారెడ్డికి ఓటేయాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తిని జిల్లాగా సాధించడం, రూ. 2 వేల కోట్ల నిధులతో నేషనల్ హైవేలను మంజూరు చేయించడం గొప్ప విషయమన్నారు. అమడగూరు మండలంలో కూడా హైవే వేయడానికి అన్ని సిద్ధం చేశామని తొందర్లోనే కార్యం రూపుదాల్చబోతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, మాజీ కన్వీనర్ శేషూరెడ్డి, భట్రాజుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్‌రాజు, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు, తదితరులున్నారు.

అర్హులందరికీ పథకాలు

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు, యువ నాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోట్లమర్రి గ్రామంలో 'గుడ్ మార్నింగ్ ధర్మవరం' కార్యక్రమం నిర్వహించారు. మూడున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనపై ప్రతి కుటుంబం ఆనందం వ్యక్తం చేస్తోందని, ఏ గడపకు వెళ్లినా జేజేలు పలుకుతున్నారన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, సర్పంచు అక్కిం దామోదర్, ఉప సర్పంచు కోళ్లమొర్రం చెన్నక్రిష్టారెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డి, రాజారెడ్డి, సుధాకరరెడ్డి, వీరారెడ్డి, దినేష్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణ, శంకర్, రమణారెడ్డి, కృష్ణవాసరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, జాంపుల చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ఆర్థికసాయం అందజేత

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న రెడ్డెన్న అనే వ్యక్తికి సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ మొత్తాన్ని ఆయన తమ్ముడు బత్తల రామ్‌ప్రసాద్‌తో అందజేశారు. కార్యక్రమంలో బాబ్జాన్, ముబారక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కదిరి అర్బన్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వీసీఎస్‌ఆర్‌ఐ విద్యాసంస్థల చైర్మన్, కదిరి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ వెన్నపూస విశ్వనాథ్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఫయాజ్, చెన్నూర్ గంగాధర్,విద్యార్థివిభాగం నాయకులు రాఘవేంద్ర, ఆసిఫ్, గురు తదితరులున్నారు.

కొత్తచెరువు: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో బైరాపురం, పోతుల కుంట, సాయినగర్ గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ భర్త మటన్ శంకర్, మాజీ సర్పంచ్‌లు శ్యాంసుందర్ రెడ్డి, శివారెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. సోమవారం ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులు, పట్టభద్రులను నాయకులు ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, ఆరీఫ్‌ఖాన్, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం, సిద్దరాంపురంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా యూత్ నాయకుడు గోవర్దన్‌రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు. జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సర్పంచ్ రమణయ్య, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

తలుపుల: వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటువేయాలని కోరుతూ సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఎంపీపీ రఫినాయక్, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, పయాజ్ అహమ్మద్, ఉప సర్పంచ్ డిక్ బాబు, టోపీరమణ, మౌలా ఉన్నారు.

గాండ్లపెంట: గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఓటర్ల ఇంటికి వెళ్లి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, సచివాలయాల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, గృహసారథులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో ప్రచారం నిర్వహిస్తున్న వెన్నపూస విశ్వనాథ్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: మండలంలోని వెంగళమ్మచెరువు ఉన్నత, ప్రాథమిక పాఠశాలతో పాటు చెర్లోపల్లి, బొంతలపల్లి, వీరాంజనేయపల్లిలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, సర్పంచ్ వెంకటేషు, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడిమర్రిలో..

తాడిమర్రి: దాడి తోట గ్రామంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ సాయినాథ్‌రెడ్డి,వైటీ చంద్రశేఖర్ రెడ్డి,దాసరి రమణ, రాజేష్‌రెడ్డి తదితరులున్నారు.

రవీంద్రారెడ్డి భార్య హరిత ప్రచారం

కనగానపల్లి: ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డి భార్య హరితతో కలిసి ప్రజాప్రతినిధులు, నాయకులు ముక్తాపురం, మామిళ్లపల్లి, దాదులూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, వైఎస్సాసీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరక్టర్ ప్రభాకర్, నాయకులు నాగముని, గంగుల సుధీర్‌రెడ్డి, రమణారెడ్డి, పాపన్న, వెంకటనారాయణరెడ్డి, రామకృష్ణ, అశోక్, అమరనాథరెడ్డి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, గోపాల్, సర్పంచ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

కదిరి టౌన్: మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో రాజకీయ నాయకులు, ఓటర్లకు ఎమ్మెల్సీ ఎన్నికలపై కదిరి ఆర్డీఓ రాఘవేంద్ర సోమవారం అవగాహన కల్పించారు. బ్యాలెట్ నమూనాపై ఓటు ఎలా వేయాలో వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ రవి ఓటర్లకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 13న మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పోలింగ్ ఉంటుందన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. బ్యాలెట్ పేపరుపై అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయన్నారు. తెలుగు, రోమన్ అంకెలు, అక్షరాల్లో రాస్తే ఓటు చెల్లదన్నారు. బ్యాలెట్ పేపర్‌పై సంతకాలు, నిరసనలు తెలియజేస్తే కూడా ఓటు చెల్లదన్నారు. అభ్యర్థి పేరు ఎదురుగా సంఖ్య 1 సరిగా వేయాలని, 2,3 వేస్తే ఓటు చెల్లదన్నారు. రెండు పేర్లకు మధ్యలో సంఖ్య వేస్తే కూడా చెల్లదన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కిరణ్ కుమార్‌రెడ్డి, ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ఎన్‌పీకుంట: ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హులందరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవినాయక్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 234, 116 పోలింగ్ బూత్‌లో పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైభవం.. రథోత్సవం

పుట్టపర్తి టౌన్: పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం సత్యసాయి శ్రీగిరి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రశాంతి నిలయం ముఖ ద్వారం వద్ద సత్యసాయి చిత్రపటాన్ని రథంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని లాగుతూ ప్రశాంతి నిలయం, విద్యాగిరి, గోకులం, ఎనుములపల్లి ,గణేష్ కూడలి, పెట్రోల్‌బంక్, చింతతోపు, గోవిందయ్యపేట, పెద్దబజార్ మీదుగా తిరిగి ప్రశాంతి నిలయానికి చేర్చారు.

ఆకట్టుకున్న మహానగర సంకీర్తన

ప్రశాంతినిలయం: పర్తియాత్రలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసిన ఆదిలాబాద్ జిల్లా సత్యసాయి భక్తులు సోమవారం పట్టణంలో నిర్వహించిన మహా నగర సంకీర్తన ఆకట్టుకుంది. పట్టణంలోని హనుమాన్ సర్కిల్‌లో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ రాజు, ఆయన సతీమణి హిమవాహిని రత్నాకర్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.


రథం లాగుతున్న భక్తులు

జీఐఎస్ విజయవంతంపై సంబరాలు

కదిరి టౌన్: విశాఖపట్నంలో నిర్వహించిన జీఐఎస్ (గ్లోబస్ ఇన్వెస్టర్స్ సమ్మిట్) విజయవంతం కావడంతో స్థానిక వాల్మీకీ పాఠశాలలో సోమవారం జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వీసీఎస్‌ఆర్‌ఐ విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ రెడ్డి, కదిరి నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, వాల్మీకి పాఠశాల అధినేత అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

కాటికోటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బత్తలపల్లి: మండలంలో కాటికోటేశ్వరుని బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవలతో స్వామిని మేల్కొలిపి నిత్యకట్ల కైంకర్య సేవలను వేదపండితులు ధనుంజయశర్మ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లింగశెట్టిపాళ్యంలోని త్రిలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం త్రిలింగేశ్వరస్వామిని ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేపట్టారు.

పుస్తకాల వితరణ

గాండ్లపెంట: మలమీదపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.30 వేల విలువ చేసే పుస్తకాలను కదిరికి చెందిన 'మానస ధార 'సేవాసంస్థ' ప్రతినిధి మైసూర్ శ్రీనివాసకిరణ్ అందించారు. సోమవారం హెచ్‌ఎం లింగాల రవీంద్రారెడ్డికి వీటిని అందించారు. కదిరి స్పేస్ కళాశాల ప్రిన్సిపాల్ సరితప్రశాంత్ జ్ఞాపకార్థం సంస్థ స్థాపించామని ఆయన చెప్పారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించుకుందాం

చెన్నేకొత్తపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించుకుందామని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి సతీమణి హరిత కోరారు. సోమవారం మండలంలోని ప్యాదిండి, నాగసముద్రం, బసినేపల్లి, చెన్నేకొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, మాజీ కన్వీనర్ నర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎంపీటీసీ పవన్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాడెం కృష్ణారెడ్డి, నాయకులు హనుమంత రెడ్డి, ఎస్‌టీడీ శీన తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం

కదిరి అర్బన్: గంగన్నగారిపల్లిలో సోమవారం సీతా రామాలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు అందించినందుకు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ

ఓడీ చెరువు: మండలంలోని కేజీబీవీ పాఠశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల్లో సోమవారం విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ నిర్వహించారు. విజ్ఞాన్ కళాశాలలో పండుగ వాతావరణంలో విద్యార్థులు సరస్వతీకి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఓ షబానా, కళాశాల కరస్పాండెంట్ బాబ్‌జాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమానికి సహకరించండి

పుట్టపర్తి అర్బన్: ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమానికి సహకారం అందించాలని జేఏసీ జిల్లా చైర్మన్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో కలెక్టర్ బసంత్‌కుమార్, డీఆర్‌ఓ కొండయ్య, ఏఓ వెంకటనారాయణకు సోమవారం విన్నవించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మనాభరావు, ఏపీఆర్‌ఎస్‌ఏ చైర్మన్ మధునాయక్ తదితరులు పాల్గొన్నారు.